www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 05 | మే | 2025
పేజీలు 8

## చేకూరి కాశయ్య కాంస్య విగ్రహావిష్కరణ



సెంటర్ స్ప్రెడ్

# వారెప్పుడూ అధికార పక్షమే

# ఎట్టెట్టా..!?



వారు అసలు ప్రతిపక్షమే ఎరుగరు. ఎప్పుడు అధికార పక్షమే అలా అని వారు ఉన్న పార్టీ ఎప్పుడు అధికారంలోనే ఉంటుందనుకుంటే పొరపాటే. అధికారంలో ఉన్న పార్టీలో చేరి అధికార దర్పాన్ని ప్రదర్శిస్తుంటారు. వీరి వలన దశాబ్దాల పాటు జెండా మోసిన వారు కనుమరుగైపోతున్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉండి అధికార వేధింపులకు గురై ఇబ్బందులు పడ్డ ఇప్పుడు పార్టీ అధికారంలో ఉన్న వివక్షకు గురికాక తప్పడం లేదు. సొంత పార్టీలోనే వివక్షకు గురికావడం అధికార పార్టీ నేతలను బాధిస్తుంది. దశాబ్ద కాలం పాటు బిఆర్ఎస్ అధికారంలో కొనసాగినప్పుడు కొందరు కాంగ్రెస్ అని చెప్పుకునేందుకు భయపడ్డారు. మరి కొందరు మాత్రం కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజల మధ్య ఉండి పోరాడారు. కాంగ్రెస్ ఉనికిని చాటారు. జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనూ ఊసరవెల్లులను తలపించే వీరు అధికారానికి అతుక్కుపోతుంటారు. గత మంత్రుల దగ్గర ముందు వెనక వారే నిలిచి ఎప్పుడు చెవిలో ఏదో ఒకటి చెబుతూ కనిపించారు. ఎవరైనా సమస్య చెప్పుకునేందుకు వస్తే అవకాశమే దక్కేది కాదు. అధికారం మారింది ఇకనైనా వీరి ఇబ్బంది తొలుగుతుందనుకుంటే ఇప్పుడు వారే కనపడుతున్నారని ఓ కాంగ్రెస్ నాయకుడు ఆవేదన వ్యక్తం చేశాడంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అవగతమవుతుంది. ఆది నుంచి పార్టీలో ఉన్న వారిని కాదని అధికార యంత్రాంగం కూడా వలసవాదులకే ప్రాధాన్యతనిస్తుందన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామినెటెడ్ పదవుల విషయంలో, పైరవీలలో వలస వాదులే ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో పార్టీకి అంకితమై పనిచేసే కార్యకర్తలు, నాయకులు కరువవుతారు. పార్టీలు మారడం ద్వారా వచ్చే అనుచరులను కాపాడుకునే క్రమంలో ఆది నుంచి పార్టీలో పని చేసే వారిని విస్మరించడం సరి కాదన్న వాదన వినపడుతుంది. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లోనైనా ప్రాధాన్యతనివ్వాలని కోరుతున్నారు. ఖమ్మంజిల్లాలో సక్యత లేక పూర్తి కాని నామినెటెడ్ పదవులను భర్తీ చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు.

-ప్రజాపక్షం/ఖమ్మం

## నిర్దేశిత గడువులోగా
## అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

స్నానాల లక్ష్మీపురంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



2లో

## జిల్లాలో ప్రశాంతంగా నీట్ పరీక్ష




2లో

## ఆదాయానికి
# మించిన ఆస్తులు

**-కొందరు ఉపాధ్యాయులపై ఏసిబి ఫోకస్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో అవినీతి నిరోధక శాఖాధికారులు కొందరు ఉపాధ్యాయులపై దృష్టిసారించారు. సమాజంలో అత్యంత గౌరవనీయ వృత్తిగా పేరొందిన ఉపాధ్యాయులపై అవినీతి నిరోధక శాఖ దృష్టిసారించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కానీ కొందరు తీరు మొత్తం ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చేలా ఉంది. ఒకప్పుడు చిట్‌ఫండ్ కంపెనీలు పెట్టి అక్కడక్కడ బోర్డు తిప్పేసినప్పుడు సమాజంలో పెద్ద చర్చ సాగింది. తర్వాత మారిన పరిస్థితులు, రియల్ వ్యాపారం ఊపందుకున్న తర్వాత అతికొద్ది మంది పాఠాలు చెప్పడమే మరిచిపోయారు. ఇందులో కొందరు పాఠశాలకు పోకుండా నిరంతరం వ్యాపారాలలో మునిగి తేలితే, మరి కొందరు పాఠశాలకు వెళ్లినా సెల్‌ఫోన్‌లో వ్యాపారాలు చేశారు తప్ప బడి గురించి, విద్యార్థుల గురించి మరిచిపోయారు.

రియల్ వెంచర్ల చుట్టూ

మిగతా 2లో..

## కమ్యూనిస్టు యోధుడు
## గురుప్రసాదరావుకు ఘన వీడ్కోలు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఎడ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి

మిగతా 2లో..

-జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమయాత్ర
-వైద్య విద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
-నివాళులర్పించిన మంత్రి తుమ్మల, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని,

## కమ్యూనిస్టు యోధుడు

# గురుప్రసాదరావుకు ఘన వీడ్కోలు







(మొదటిపేజీ తరువాయి)

చెందాగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్థం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాద రావు ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్థంగా పేదవర్గాల సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజాకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి పూర్ణదందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.

# అక్రమార్కులపై పోలీసుల ఉక్కుపాదం

**నాలుగు కేజీల గంజాయి పట్టివేత**
**- అక్రమ ఇసుక వాహనాలు పట్టివేత**
**- నిందితుల అరెస్టు**





**ప్రజాపక్షం/ మధిర :** అక్రమార్కులపై స్థానిక పోలీసులు ఉక్కుపాదం మోపారు. మధిర టౌన్ ఎస్‌హెచ్‌ఓ, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి ఆధ్వర్యంలో అక్రమంగా గంజాయి, ఇసుకను తరలిస్తున్న వాహనాలను, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్‌హెచ్‌ఓ రుత్విక్‌సాయి మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రం పుష్పలంక నుండీ తీసుకు వచ్చిన సుమారు రూ.2లక్షల విలువ చేసే 4కేజిల గంజాయిని దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయితో పాటు ఒక బైక్, రూ.6వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొబైల్ నెంబర్ ట్రేస్ కాకుండా ఇన్‌స్టా గ్రామ్ గ్రూప్ ద్వారా విక్రయాలు జరుగుతున్నాయని, మొత్తం 12మంది ముఠా సభ్యులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆంధ్రా నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను మడుపల్లి వై జంక్షన్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. రెండు ఇసుక లారీలు, క్వారీ లారీని, నాలుగు కార్లను అదుపులోకి తీసుకున్నామని, మై వీల్స్ యాప్ ద్వారా అక్రమ ఇసుక దందా జరుగుతుందని, అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన 7గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులను కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ప్రజాపక్షం/ఏన్కూర్ :** రోడ్డు ప్రమాదంలో భార్య మృతిచెందగా భర్త, బిడ్డ పరిస్థితి విషమంగా మారిన సంఘటన మండల కేంద్రం ఏన్కూర్‌లో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్‌ఐ రఫి తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిదిలోని రామా తండాకు చెందిన సోడియం బ్రహ్మ, భార్య సంధ్య, కూతురు అమృత ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై రామా తండానుంచి ఏన్కూర్ ప్రధాన సెంటర్‌కు వెళుతుండగా అదేసమయంలో మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుకవైపునుంచి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి 108 వాహనం లో ఖమ్మం తరలిస్తుండగా సోడియం సంధ్య (38) మార్గమధ్యంలో మృతిచెందింది. ఇదిలా ఉండగా తండ్రి, కూతురు పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఎస్‌ఐ రఫి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







# జిల్లాలో ప్రశాంతంగా నీట్ పరీక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వైద్య విద్యను అభ్యసించేందుకు నిర్వహించే నీట్ యుజి (2025) ప్రవేశ పరీక్ష ఖమ్మంజిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. మొత్తం 2,739 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 2,671 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 69 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. నీట్ పరీక్షకు మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఖమ్మంలోని ఎస్‌ఆర్అండ్‌బిజిఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాంతి నగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్నెస్పి కెనాల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, యూనివర్సిటీ పిజి కళాశాల, కేంద్రీయ విద్యాలయం కరుణగిరిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద సమీపంలోని జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లను మూసివేశారు. అధికారులు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.

## నిర్దేశిత గడువులోగా

# అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వైరా మండలం స్నానాల లక్ష్మీ పురం గ్రామంలో పర్యటించారు. ఈస ందర్భంగా వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మల్లు భట్టివిక్రమార్కకు స్వాగతం పలికారు. గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న స్నానాల ఘాట్ స్నానాల గదులు, ప్రహారీగోడ, వైరా నది వాగుపై నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్, చెక్‌డ్యామ్‌పై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ నిర్దేశించుకున్న గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి జనరల్ సెక్రటరీ నూతి సత్యనారాయణ గౌడ్, మల్లు రామకృష్ణ, జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయానికి మించిన ఆస్తులు

(మొదటిపేజీ తరువాయి)

తిరుగుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారు. మండల విద్యాశాఖాధికారులు లేకపోవడం ప్రధానోపాధ్యాయులే ఈ బాధ్యత నిర్వర్తించడం ఇందుకు కారణమవుతుంది. ప్రభుత్వ విద్యా విధానం మొత్తం ఎద్దు ఈనిందంటే గాటికి కట్టేయ్యమన్న చందంగా తయారైంది. విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల సంఖ్యకు మధ్య సంబంధం లేదు. వీటి గురించి ఆలోచించే వారు లేరు. ప్రభుత్వ విద్యావ్యవస్థ రోజు రోజుకు నిర్వీర్యం అవుతుంటే అదేమి పట్టని వారు ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. అక్రమాస్తులు కూడబెట్టడంలో పోటీపడుతున్నారు. విద్యాశాఖ చర్యలు తీసుకుని ప్రక్షాళన చేయడంలో వైఫల్యం చెందిన నేపథ్యంలో అక్రమాస్తులు, అక్రమార్జనకు సంబంధించి అవినీతి నిరోధక శాఖాధికారులు దాడులు చేస్తే వ్యాపారాల్లో మునిగి తేలుతూ వృత్తికే కళంకం తేస్తున్న కొందరిలో నైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నారు.

# అశ్వారావుపేటలో గాలివాన బీభత్సం

**- అకాల వర్షంతో తడిసిన ధాన్యం**



**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** అశ్వారావుపేట మండలంలో ఆదివారం ఈదురుగాలలు, ఉరుములు, మెరపులతో కురిసిన అకాల వర్షం కురిసింది. అకాల వర్షంతో వాతావరణ చల్లబడటంతో ప్రజలు సేదతీరారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఆరబోసిన ధాన్యం అకాల వర్షంతో తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులు తమ పంటలను కాపాడుకోవటానికి ప్లాస్టిక్ కవర్లు, తార్పల్లి కవర్లు వంటి వాటిని ఉపయోగిం వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దవ్వటంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో అధికారుల నిర్లక్ష్యం వలననే మాకు ఏ పరిస్థితి ఏర్పడిందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిపై స్పందించి అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లలో పేదలకు ప్రాధాన్యతనివ్వండి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం చెబుతున్నట్లుగా నిరుపేదలకు ప్రాధాన్యతనివ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ కోరారు. లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం మితిమీరుతుందని తద్వారా ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎల్ 1లో ఉన్న పేదలకు సైతం అన్యాయం జరుగుతుందన్నారు. సిపిఐ 29, 30, 33 డివిజన్ల సంయుక్త మహాసభ ఆదివారం త్రీటౌన్‌లో జరిగింది. మహాసభకు లింగయ్య, అశోక్ అధ్యక్షవర్గంగా వ్యవహరించిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పట్టణీకరణ వేగంగా జరుగుతుందని పట్టణంలో మౌలిక వసతుల కల్పన భారంగా మారిందన్నారు. ఖమ్మంజిల్లాకు సంబంధించి మూడింట ఒక వంతు జనాభా ఖమ్మం పట్టణంలోనే కేంద్రీకృతమైందని సురేష్ తెలిపారు. పట్టణ పేదలకు సైతం జాతీయ ఉపాధి హామీ పని అవకాశాన్ని కల్పించాలన్నారు. మున్నేరు రక్షణ గోడల క్రింద స్థలాలు కోల్పోతున్న వారికి తగినవిధంగా పరిహారం చెల్లించాలని సురేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఆయన తెలిపారు. పట్టణంలో సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి పోరాట కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. సభలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పట్టణ నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, సత్యనారాయణ, భూక్యా రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలో 30వ డివిజన్ కార్యదర్శిగా వల్లెపు లింగయ్య, 29వ డివిజన్ కార్యదర్శిగా నక్కా లింగయ్య, 33వ డివిజన్ కార్యదర్శిగా ఉడత అశోక్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మహాసభకు ముందు సిపిఐ పతా

# వోల్టేజ్‌ని తట్టుకునేందుకు నియంత్రికలు ఏర్పాటు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని కల్లూరు బత్తులపల్లి ,పెద్ద కోరుకొండి, విద్యుత్ ఉపకేంద్రంల పరిధిలో రూ. 30 లక్షల విలువ చేసే విద్యుత్ నియంత్రకలు లో వోల్టేజ్ ని తట్టుకునేందుకు కల్లూరు పట్టణం తో పాటు గ్రామీణ ప్రాంతాలలో నియంత్రకలు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ వినియోగదారులు 28,000 మంది కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరాను అందించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ శాఖ అధికారులు వెంకట్, రామ్‌రెడ్డి లు తెలిపారు. కల్లూరు విద్యుత్ ఉప కేంద్రం 8 ఏర్పాటు చేయడం 100 కె వి ఎల్, ఒక్కోటి మూడు లక్షల విలువ చేసేవి పట్టణంలోని అధికంగా లో వోల్టేజ్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు అధికారి వెంకట్ అదే విధంగాపెద్ద కోరుకొండి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో చెన్నూరు, తెలగారం, రావికంపాడు, లింగాల గ్రామాలలో మొత్తం నాలుగు ఒక్కోటి రూ లక్షన్నర తోఏర్పాటు చేయడం జరిగిందని వేసవిలో అధిక లోడింగ్‌లో వోల్టేజ్ ని తట్టుకునేందుకు వినియోగదారుల సౌకర్యార్థం ఇబ్బంది లేకుండా చేయడం పూర్తయిందని అదేవిధంగా గ్రామాలలో లూజు లైన్లు సవరించుట ,కొత్త పోల్స్ వేయడం జరిగిందని పేర్కొన్నారు.

# పదిలో ఫస్ట్ ర్యాంక్ విద్యార్థినికి సన్మానం





**ప్రజాపక్షం/కొణిజర్ల :** కొణిజర్ల మండలంలో మండల ఫస్ట్ ర్యాంక్ సాధించిన తనికెళ్ల గ్రామానికి చెందిన మేకల దీప్తి, రెండో స్థానంలో నిలిచిన అప్పికట్ల ఊహితకు సిపిఐ గ్రామశాఖ తరుపున ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు పివిరావు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గడల భాస్కర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్‌లో మంచిస్థాయికి ఎదుగుతారని అన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం అవసరమని చదువులో పోటీతత్వం ఉంటేనే మంచి మార్కులు సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, పిన్నం పుల్లయ్య, బాసా నాగరాజు, పొట్లపల్లి సీతారాములు, పొట్లపల్లి నరసింహారావు, లకావత్ రాములు, అచ్చయ్య, విద్యార్థిని తల్లితండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అప్పికట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేతన వెతలు..!

**-భారంగా మారిన కుటుంబ పోషణ**

**-ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు**




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని ఉపాధి హామీలో పనిచేస్తున్న ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందిని క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల సమయంలో చెప్పి కనీసం వేతనాలు కూడా ఇవ్వకుండా నానా ఇబ్బందులు ప్రభుత్వం పెడుతుందని, ప్రతి నెల ఐదో తేదీ లోపు వేయాల్సి ఉండగా నేటికీ ఇంకను మూడు నెలలు దాటిన వేతనాలు వ్యక్తిగత ఖాతాలలో జమ చేయకపోవడం వలన కుటుంబ పోషణ భారంగా మారి అప్పులు పాలవుతున్నట్లు పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో వారికి పని కల్పించే స్థితిలో ఉన్న వీరికి వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు వారు వాపోతున్నారు. వేతనాలు లేక అప్పులు పాలవుతున్నారు. ఉపాధిలో వేతనాలు లేక అప్పుల పాలై జీవనాన్ని కొనసాగించలేక ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం స్పందించి వేతనాలు ప్రతి నెల చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి : తమ్మినేని




**ప్రజాపక్షం/ఖమ్మం :** కేంద్రం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని మావోయిస్టుల పేరున ఆదివాసీలపై జరుగుతున్న అమానుష దాడులను నిలిపి వేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఏడాది కాలం నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతం చేస్తామంటూ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై దాడులు చేస్తుందని ఆయన ఆరోపించారు. శాంతి చర్చలకు మావోయిస్టులు సిద్ధమంటూ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా అణిచివేత చర్యలకు పాల్పడడం దారుణమని ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని తమ్మినేని తెలిపారు. ఆదివారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం బండారు రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని మాట్లాడుతూ పౌర సమాజంలోని మేధావులు, పౌర హక్కుల సంఘాల నేతలు శాంతి చర్చలకు తాము మధ్యవర్తులుగా వ్యవహరిస్తామని కోరిన కేంద్రం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలు పాలక వర్గాలుగా ఉండి కూడా శాంతి చర్చలను కోరుతున్నాయని అయిన కేంద్రం పట్టించుకోకుండా ఫాసిస్టు ధోరణిని అవలంభిస్తుందన్నారు. అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే ఆపరేషన్ కగార్ జరుగుతుందన్నారు. కేంద్ర వైఖరి మారకపోతే సిపిఎం ప్రజాస్వామిక శక్తులు, వామపక్ష, ప్రతిపక్ష పార్టీలను కలుపుకుని ఉద్యమిస్తామని తమ్మినేని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు సుబ్బారావు, మెరుగు సత్యనారాయణ, షేక్ బషీరుద్దీన్, పి. రమ్య, ఆర్. ప్రకాష్, నర్సయ్య, డాక్టర్ బారవి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/కామేపల్లి:** కామేపల్లిలో ఈనెల 8న ఉదయం 7:30కు శ్రీ బాల త్రిపుర సుందరి సమేత సపంచాయతన సహిత ఇష్టకామేశ్వర స్వామి దేవాలయ జీర్ణోద్ధరణము, శ్రీ గురు హరి హర మహాక్షేత్రం దేవాలయం(శివాలయం) నిర్మాణానికి శంకుస్థాపన వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గొట్టుపర్తి శివాజీ తెలిపారు. శనివారం కామేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరమ పూజ్య సద్గురు శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య అనుగ్రహంతో, శ్రీ కాళీ వనాశ్రమ పీఠాధిపతులు పూజ్య శ్రీ చంద్రకాళీ ప్రసాద్ మాతాజీ వారి దివ్య ఆశీస్సులతో ఈ వేడుకలలో భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధి బృందం దమ్మలపాటి శివాజీ, కోటగిరి రాము, మహంకాళి రామ నర్సయ్య, అంతోటి అచ్చయ్య, భూక్యా శ్రీను నాయక్, అజ్మీర హరి నాయక్, జరపల రామారావు, అజ్మీర రాందాస్, అజ్మీర అర్జున్ నాయక్, కొర్ర రాములు, దీవెల నరసయ్య, భూక్యా సీతారాములు, కేశగాని నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గురుప్రసాద్‌కి ఐఏఎల్ నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మం :** సీనియర్ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద్‌కు ఐఏఎల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం న్యాయవాదగా, ఐఏఎల్ నాయకునిగా గురుప్రసాద్ పేదల పక్షాన పని చేశారని ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు లు తెలిపారు. గురుప్రసాద్ మరణం న్యాయ వ్యవస్థకు తీరని లోటని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి ఎంజి ప్రియదర్శినికి కూడా ఐఏఎల్ నివాళులర్పించింది. నివాళులర్పించిన వారిలో మహిళా కార్యదర్శి షేక్ నస్రీన్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జివి లక్ష్మి నారాయణ, ఎం. సతీష్, ఐఏఎల్ నాయకులు రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, కొల్లాటి చంద్రశేఖర్, ఎండి ఫర్వేజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం



**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన రేగళ్ల నరేష్, గౌతమి దంపతుల కుమార్తెలు చి।। కావ్యశ్రీ, నవ్యశ్రీ ఓణీల అలంకరణ వేడుకలలో పిన పాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నా రులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళ గురు ప్రసాద్ చిత్రపటానికి నివాళి



**ప్రజాపక్షం/సుజాతనగర్ః** సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం ప్రాంత ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురు ప్రసాద్ శనివారం మృతిచెందగా ఆదివారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్ సిపిఐ కార్యాలయంలో సుజాతనగర్ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నిబద్ధతగల నాయకుడిని కోల్పోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు భాగం శేష భూషణం, రైతు సంఘం మండల అధ్యక్షులు మదన్ సింగ్, ఎంపీటీసీ సభ్యులు మూడు గణేష్, ఎస్ఎంసి చైర్మన్ కుమారి కృష్ణ, దండు సురేష్, బుక్య శ్రీను, రాజేష్, ప్రతాప్ సింగ్, కుమారి నాగేశ్వరరావు, చెల్లి రామారావు, బాలు, రామయ్య, మండే పిచ్చయ్య, భాగం శ్రీకాంత్, భవాని, రైస్ మిల్ హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అన్నదాతలకు నష్టం



**ప్రజాపక్షం/సుజాతనగర్ః** అకాల వర్షంతో అన్నదాత లకు నష్టం వాటిల్లింది. ఆరు గాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చేసరికి వర్షం రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి, మొక్కజొన్న రైతులు తమ పంటలను హార్వెస్టర్ యంత్రంతో కోసి కల్లాల్లో ఆరబెట్టుకుంటున్నారు. సుజాతనగర్ మండలం కేంద్రంలోని రాఘవపురం రోడ్డులో సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సుజాతనగర్ చుట్టుపక్కల ప్రాంతాల రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకున్నారు. లారీలు రాక ధాన్యాన్ని కొనక రైతులు చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు. వర్షాలు రావడంతో పట్టాలు కొనలేక చాలీచాలని పట్టాలతో వరి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. తేమ శాతం రావడం కోసం రోజుల తరబడి టార్పాలిన్ పోస్తూ ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతులు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రైతులు గుర్తింపు కార్డుల కోసం నమోదు చేయించుకోవాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రైతులు గుర్తింపు కార్డుల నమోదు కోసం స్థానిక ఏఈవో ల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేయించుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసా యాధికారి యం.రాధ సూచించారు. మండల కేంద్రం లోని ఆదివారం వ్యవసాయ కార్యా లయంలో విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథ కాలు లబ్ధిపొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అన్నారు. కావునా రైతులు వెంటనే స్థానిక ఏఈవో లను సంప్రదించాలని సూచించారు. సోమవారం నుంచి ఆయా రైతు వేదికలో ఏఈవో లు అందుబాటులో ఉంటారని తెలిపారు. కావునా రైతులు నమోదు చేయించుకోవాలని అన్నారు. భూ భారతి పోర్టల్ లో నమోదు కోరకు భూమి ఉన్న ప్రతీ రైతు వారి ఆధార్కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ తో లింక్ అయిన ఫోన్ తో ఏఈవో ను కలవాలని సూచించారు. పీఎం కిసాన్ ప్రధానమంత్రి, ఫసల్ భీమా, రాష్ట్రీయకృషి వికాస యోజన, భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు అందాలంటే రైతు గుర్తింపు తప్పని సరి అన్నారు. రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన తుమ్మల, కూనంనేని




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** ఆదివారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, గురుదక్షిణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులకు సాంబశివరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ, చేకూరి కాశయ్య నిబద్ధత గల నిజాయితీ గల నాయకుడని, ఆయన కొత్తగూడెం ప్రాంతానికి చెందిన వాడు కావడం మనకెంతో గర్వకారణ మని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా అందరికీ సుపరిచితుడు చేకూరి కాశయ్య విగ్రహాన్ని కొత్తగూడెం నడిబొడ్డులో విగ్రహ ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బిక్కసాని నాగేశ్వరరావు, తాళ్లూరు వెంకటేశ్వరరావు, చేకూరి వెంకట్, వాసిరెడ్డి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, రుక్మందర్ బండారి, అన్వర్ పాషా, కొట్టి వెంకటేశ్వర్లు, నాగబాబు, గౌస్, హుస్సేన్, మజీద్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, బి.శీను, హైమత్ వినోద్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, దూడల కిరణ్, జానీ, అశోక్, నగేష్, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల ఉన్నవారికి, కార్యకర్తలకి ఇందిరమ్మ ఇల్లులు కేటాయించారని వాటిని తక్షణమే రద్దు చేసి అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆదివారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతురావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలైన నిరుపేదలను వదిలిపెట్టి పార్టీకి అనుకూలమైన వారికి ఇందిరమ్మ ఇండ్లు జాబితా పేర్లు చేర్చడం ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు, బంధువుల పేర్లు మొదటి లిస్టులో పేర్లు జాబితాలో రావడం ఏంటని నిరుపేదలకు అసలైన అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకుల పద్ధతి మార్చుకోవాలని, ఇందిరమ్మ అర్హుల జాబితాలో కమిటీ పేర్లతో ఉన్న సభ్యులు ఆ కమిటీలో ఉన్న అనర్హులు ఎవరైతే ఉన్నారో వారిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆళ్లపల్లి పంచాయితీలో 5 ఇండ్లు రావడం అనేది చాలా దౌర్భాగ్యమైన విషయమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో సర్వే కరెక్ట్‌గా నిర్వహించలేదని గ్రామ సభలనే నిలదీశామని ఆ రోజు మళ్లీ రీ సర్వే చేసామని అధికారులు చెప్పిన, తప్పులను సరిదిద్దిపైకి పంపామని అధికారులు చెప్పారని, కానీ ఆ రోజు ఆళ్లపల్లి పంచాయితీలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో ఆళ్లపల్లి మేజర్ పంచాయితీకి కేవలం 5 ఇండ్లు కేటాయించారని ఇది చాలా బాధాకరమని అన్నారు. సుమారు 300కి పైగా అర్హుల జాబితాలో ఉండాల్సిన వారు కేవలం ఎల్ 1లో 35 మందిని సూచించారని, దీని వల్ల చాలా మంది అర్హులైన ప్రజలు నిజంగా ఇందిరమ్మ ఇండ్లు కోల్పోయారని దీనిని దృష్టిలో పెట్టుకొని పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి, ఇకనైనా ఇందిరమ్మ ఇండ్ల రి సర్వే చేయించి అర్హుల లిస్టును ప్రకటించి ఎల్ వన్ లిస్టులో పెట్టాలని, ఎవరైతే అధికారులు అసంపూర్తిగా సర్వే చేశారో పూర్తి క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ తరపున ఖండిస్తూ డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కూడా ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు కేటాయించాలని చాలా సందర్భాలలో చెప్పారని అది నిరూపించుకోవాలని ఆయన సూచించారు. పొత్తులో భాగంగా ఎలక్షన్ హామీలలో మనం ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని అధికారులు తప్పు చేసిన అది ప్రభుత్వ వైఫల్యం చెందుతుందని, అధికారులు ఎక్కడ తప్పు చేశారో శాసన సభ్యులు గుర్తించి ఆళ్లపల్లి మండలానికి రావాలసిన ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కొమరం హనుమంతు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, మండల నాయకులు రమేష్, వెంకన్న, తాళ్లపల్లి శ్రీను, బత్తిని శ్రీను, ఎస్కే కరిముల్లా పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల రక్షణకై మే 20న సమ్మెకు సన్నద్ధం కావాలి

**-నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**
**-సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.భూపాల్**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** నాలుగు లేబర్ కోట్ల రద్దు కోసం భారతదేశ కార్మిక వర్గం ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం .భూపాల్ పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ, మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సకల కార్మికులు భారత దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నూతన కార్మిక కోడ్ ల పేరుతో నాలుగు కోడ్ లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం, కార్మికులను టార్గెట్ చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్న పద్ధతులకి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును, ప్రశ్నించే హక్కును, ఉద్యోగ భద్రత హక్కులను, జీతాలు పెంచే ఉన్న హక్కులను, యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. 20న జరుగు సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.భూపాల్ కార్మికుల కు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగస్తులు మీద ఉత్పత్తి పెరిగి కోటానుకోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్న కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. కార్మికులు ఉద్యోగస్తులు చాలీచాలని వేతనాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికు ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. స్థూల జాతీయోత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తూ భారతదేశ అభివృద్ధిలో కార్మిక శ్రమ కీలకపాత్ర పోషిస్తుందని కానీ పాలక వర్గ విధానాల వల్ల శ్రమ కు తగ్గ ఫలితం లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. కార్మికుల శ్రమ కు విలువలేకుండా చేస్తున్న బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కోడ్ లు అమలు చేయకుండా ఆపాలనీ పిలుపునిచ్చారు. కార్మిక వర్గ రక్షణ కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాలు అన్ని ఒక్క తాటి పైకి వచ్చి పోరాటానికి సిద్ధం అవుతున్నాయని అన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుట కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, సిఐటియు నాయకులు రాజారావు, వై వెంకటేశ్వరరావు, అబ్బాస్, గుగులోత్ సక్రం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉనికి చాటేలా సమ్మెను జయప్రదం చేద్దాం

**ఎఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్**






**ప్రజాపక్షం/ఇల్లెందు:** ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను సింగరేణి ఉనికి చాటేలా జయప్రదం చేద్దామని ఎఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక విఠల్‌రావు భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 44 కార్మికచట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక సంఘాలను, కార్మికులను బలహీనపరిచే విధంగా తయారుచేసి యాజమాన్యానికి లబ్ధి చేకూరే విధంగా నాలుగు కోడ్‌లు ఉన్నాయని, ఈ మేరకు జాతీయ కార్మిక సంఘాలన్నింటిని కలుపుకుని ఈనెల20 న నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దుకై దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. మే రెండో వారంలో సమ్మె ముందుకు వెళ్లే విధంగా అన్ని కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతామన్నారు. కోయగూడెం, సత్తుపల్లి ఉపరితల గనులకు 202122న టెండర్లు పిలిచినప్పటికీ పనులను ఆరంభించలేదని, టెండర్ పాలసీ ప్రకారం సంవత్సరకాలంలో పనులు ప్రారంభించకపోతే ఆ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంపై కేంద్ర బొగ్గు గనుల కార్మిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి కోయగూడెం, సత్తుపల్లి ఓబి, కోల్ టెండర్లును సింగరేణికి కేటాయించే విధంగా చూడాలన్నారు. తెలంగాణలో భూముల రేట్లు పెరగడంతో కార్మికులు భూమి కొనే పరిస్థితి లేదని, సింగరేణి కార్మికవర్గానికి భూమిని కొని అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్వంధ వైఖరి వలన బొగ్గు గనులు రాకుండా అవుతున్నాయన్నారు. సింగరేణిలో 27భూగర్భ గనులు, 17ఉపరితల గనులుంటే 2025 ఆర్థిక సంవత్సరంలో సుమారు 2 భూగర్భ గనులను మూసివేశారని వాటిలో ఆర్‌కె6, కేకే5 గనులు సంవత్సరంలో మూయనున్నట్లు తెలిపారు. వాస్తవానికి సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందులో సింగరేణి కార్మికులు ఒకప్పుడు 12,000మంది ఆపరేటర్లుంటే నేడు 600మంది కార్మికులున్నారని, జేకే5ఓసీ మూతపడనుండటంతో 12మంది ఆపరేటర్లను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారని అన్నారు. బొగ్గు పుట్టినిల్లైన ఇల్లెందులో జేకే5ఓసీ విస్తరణలో భాగంగా పూసపల్లి ఓసీని వెంటనే ప్రారంభించి, కార్మికుల ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా చూడాలన్నారు. జేకే5ఓసీ ఓబీ, కోల్ టెండర్లను ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పితే సింగరేణి కార్మికులు లేకుండా ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయిస్తారని తెలిపారు. ఈ విషయమై సింగరేణి సీఎండీని కలిసి జేకే5ఓసీలో కోల్ టెండర్‌ను సింగరేణి సంస్థకు కేటాయిస్తే సింగరేణి కార్మికులు బదిలీ కాకుండా ఇక్కడే ఉండే అవకాశం ఉంటుందన్నారు. సింగరేణి కార్మికునికి ఇల్లు కట్టుకోవడానికి రూ.10లక్షలు వడ్డీ లేని రుణం ఇచ్చినట్లు, కోల్ ఇండియా తరహాలో రూ.30లక్షలు ఇళ్లు కట్టుకోవడానికి ఇవ్వాలని కోరారు. సింగరేణి భూగర్భ గనులు ఉన్నచోట సింగరేణి కార్మికులే క్యాంటీన్ నడిపే విధంగా చూడాలన్నారు. సింగరేణి కార్మికుల వైద్యానికి సంవత్సరానికి రూ.250కోట్లు ఖర్చు చేస్తున్న కార్పొరేట్ ఆసుపత్రులు కార్మికుల దగ్గర నుంచి రూ.20లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో ఓ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మికుల వైద్యం కోసం పైసా ఖర్చు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎఐటీయూసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య, కార్పోరేట్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, శాఖా కార్యదర్శి మహమ్మద్ నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు దాసరి రాజారాం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, అజ్మీర కిశోర్, మంచాల వెంకటేశ్వర్లు, ఎస్.రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు వేసవిలో చెరువులు, బావులవెంట తిరగొద్దు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** గ్రామంలోని పిల్లలు వేసవి సెలవుల్లో ఇంటిదగ్గరే ఉండి ఆటలు ఆడుకోవాలని చెరువులు, బావుల వద్దకు ఈతకు వెళ్లి ప్రమాదాల బారిన పడొద్దని ప్రభుత్వ ఉపాధ్యాయుడు గడల భాస్కర రావు అన్నారు. మండల పరిధిలోని తనికెళ్ల సిపిఐ ఆధ్వర్యంలో గడల సీతారామయ్య ట్రస్ట్ ద్వారా పిల్లలకు ఆదివారం క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి సెలవుల్లో ఎండలకు తిరిగి అనారోగ్యానికి గురికావద్దని పిల్లల తల్లి తండ్రులు కూడా పిల్లలు ఎటుపోతున్నారో కనిపెట్టుకొని ఉండాలని అన్నారు. ఎక్కువగా సరదాకోసం ఈతకు వెళతారని దీనివలన ఎక్కువమంది పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారని వేసవి కాలం సెలవులు పూర్తయ్యేవరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఉదయం సాయంత్రం ఎండలేని సమయంలో ఆటలు ఆడుకోవాలని పిల్లలకు సూచించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పివిరావు, తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, పిన్నం పుల్లయ్య. పొట్లపల్లి సీతారాములు, పొట్లపల్లి నరసింహారావు, బాసా నాగరాజు, అన్నారపు గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ఇల్లెందు:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు నిలిపివేయాలని, సింగరేణి పరిరక్షణకు కొత్తగనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నభీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఇల్లెందు శాఖ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏరియా జీఎం వి.కృష్ణయ్యకు సమ్మె నోటీస్‌ను అందించి అనంతరం మాట్లాడారు. సింగరేణిలో సమ్మె సంపూర్ణంగా జయప్రదం చేయాలని, దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టుగా ఉండి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మందికి అన్నం పెడుతున్న సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రభుత్వరంగ సంస్థల పాలిట శాపంగా పరిణమించాయని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించుకోవాలన్నా సింగరేణి సంస్థను రక్షించుకోవాలన్న కార్మికులను కట్టు బానిసలుగా మార్చనున్న లేబర్ కోడ్‌లను నిలుపదల చేయాలన్న ఐక్య పోరాటాలే శరణ్యమని మే20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో రాజకీయాలకు అతీతంగా ప్రతి కార్మికుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి దిమ్మ తిరిగేలా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షుడు సిరాజ్ అహ్మద్, బ్రాంచి కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్, సీఐటీయూ మండల సమన్వయకర్త తాళ్లూరి కృష్ణ, సీనియర్ నేత వరగంటి రాజ మొగిలీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన



**ప్రజాపక్షం/కరకగూడెంః** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేడు మండలంలో జరిగే పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9:00 గంటలకు కరకగూడెం మండలం రఘునాధపాలెంలో నూతన గ్రామపంచాయితీ కార్యాలయం ప్రారంభోత్సవం, ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం, కల్యాణ లక్ష్మి, ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం పాల్గొంటారని, ఉదయం 10:00 గంటలకు తాటిగూడెంలో సిసి రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో, ఉదయం 10:30 నిమిషాలకు, వెంకటాపురంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో, ఉదయం 11:00 గంటలకు వట్టం వారి గుంపులో సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో, ఉదయం 11:30 నిమిషాలకు, చిర్రమళ్ళులో సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అనుబంధ రైతు సంఘం జిల్లా నాయకులు నకిరేకంటి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ములకలపల్లి మండలంలోని కమలాపురంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పండించిన పంటలను మద్దతు ధరతో సకాలంలో కొనకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతు రాజ్యాం, రైతు ప్రభుత్వమని చెపుతున్న పాలకులు రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం దారుణమని అన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. తేమ శాతం, ఇతర షరతులు లేకుండా బేషరతుగా కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామానికి ధాన్యం గోడౌన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి సవళ్ల శివ, రైతులు నకిరెకంటి ప్రసాద్, కుక్కమూడి రాములు, బైటి భద్రయ్య, నరేందర్, కొట్టే బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్నా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం లేదు..



**ప్రజాపక్షం/ములకలపల్లి:** అధికార పార్టీ నేతలు సూచించిన వాళ్ళకి తప్ప అర్హత ఉన్న వాళ్ళకి ఇందిరమ్మ ఇండ్లు అందటం లేదని బిఆర్ఎస్ గ్రామ కమిటీ సభ్యులు ఊర బుద్ధి వెంకన్న ఆరోపించారు. కమలాపురంలో ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఏకపక్ష్యంగా కమిటీలు వేసి వాళ్ళకు అనుకూలంగా ఉన్న వారికి ఇండ్లు ఇస్తున్నారని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పార్టీలకు అతీతంగా ఇండ్లు మంజూరయ్యాని గుర్తు చేశారు. మూడు వందలకు పైగా ఉన్న కుటుంబాలు ఉన్న పంచాయితీకి కేవలం పద్దెనిమిది ఇండ్లు ఇవ్వడం అన్యాయమని, అర్హులందరికి ఇండ్లు ఇవ్వాలన్నారు. మండలంలోని కొన్ని పంచాయితీలలో అధికార పార్టీ లీడర్లు ఇండ్లు మంజూరుకు పైసలు సైతం వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఏడాదిన్నర పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గోగ్గల ఆదినారాయణ, కుంజా రామ్మూర్తి, సిపిఎం ఎంఎల్ నకిరికంటి నాగేశ్వరరావు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం, గ్రామ కమిటీ కార్యకర్త సున్నం వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం వెంపటి

## -నేడు వెంపటి సూర్యనారాయణ సంస్మరణ



**ప్రజాపక్షం/ఖమ్మం :** వెంపటి సూర్యనారాయణ ఐదు దశాబ్దాల పాటు ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో తరచూ వినిపించిన పేరు. కార్యకర్తగా, నాయకునిగా ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో, నిజాయితీతో పనిచేసి కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు బలోపేతానికి కృషి చేశాడు. వైరా మండలం గొల్లెనపహాడ్ గ్రామంలో రైతాంగ కుటుంబంలో జన్మించిన వెంపటి సూర్యనారాయణ పిన్న వయస్సులోనే నాడు జరుగుతున్న స్వాతంత్ర్య సంగ్రామంలో పాలు పంచుకున్నాడు. పలు ఆందోళనల్లో పాల్గొన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన సూర్యనారాయణ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులయ్యారు. కమ్యూనిస్టు పార్టీ చీలిన సమయంలో సిపిఎం వైపు మొగ్గిన ఆయన తిరిగి మాతృ సంస్థలో చేరి కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేశారు. నల్లమల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్అలీ, పువ్వాడ నాగేశ్వరరావు, దొండపాటి వెంకయ్య, చావా వెంకటేశ్వరరావు, తాళ్లపల్లి రాములు, పారుపల్లి పుల్లయ్య, కర్నాటి కృష్ణయ్య, వాసిరెడ్డి వెంకటపతి, వెంపటి రాంకోటయ్య, తుళ్లూరి పెద్దసత్యం తదితరులతో కలిసి ఆయన పనిచేశారు. 1967లో మహ్మద్ రజబ్అలీ తదితరులు సిపిఎం నుంచి సిపిఐలో చేరెందుకు మిగిలిన పార్టీ బాధ్యులతో కలిసి  సూర్యనారాయణ కృషి చేశారు. 1967 శాసనసభ ఎన్నికల సందర్భంగా పార్టీలో చేరక ముందే మహ్మద్ రజబ్అలీకి కంకి కొడవలి గుర్తుపై పోటీ చేసే అవకాశం కల్పించడంలో సూర్యనారాయణ కీలక భూమిక పోషించారు. రజబ్అలీ గెలుపు కోసం అదే రీతిలో కృషి చేశారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శిగా సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన సూర్యనారాయణ ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బి తదితర సంస్థల్లో యూనియన్‌ను స్థాపించి బలమైన సంఘంగా తీర్చిదిద్దారు. సంఘ సభ్యులకు ఏ ఇబ్బంది కలిగిన తాను ఉన్నానంటూ వాలిపోయేవాడు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పార్టీ ఏ ప్రాంతంలో పనిచేసే బాధ్యత అప్పగించిన ఆ ప్రాంతంలో పనిచేస్తూ అందరి ప్రశంసలు పొందేవాడు. కొత్తగూడెంలో పని చేస్తున్నప్పుడు సిద్ది వెంకటేశ్వర్లును పాల్వంచ ప్రాంతంలో నాయకునిగా తీర్చిదిద్దడంలోనూ సిపిఐని బలమైన పార్టీగా నిలపడంలోనూ ఆయన కృషి మరువలేనిది. జర్నలిస్టుగా పనిచేసేందుకు కొత్తగూడెంకు వచ్చిన కూనంనేని సాంబశివరావుకు స్థానిక పరిస్థితులను వివరించడమే గాక సిపిఐతో అనుబంధం ఏర్పడి నాయకునిగా ఎదిగేందుకు అవకాశం కల్పించారు. ఖమ్మంజిల్లా కార్యవర్గ సభ్యునిగా అప్పటి జిల్లా కార్యదర్శి టివి చౌదరికి సంపూర్ణ సహాయ సహకరాలను అందించిన ఆయన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా అప్పట్లో కూలీ రేట్ల పెంపు కోసం గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సైతం పని చేశారు. పార్టీ నిధి సేకరణ విషయంలో సూర్యనారాయణ అందరికీ ఆదర్శం. నిధి సేకరణ కోసం గ్రామ గ్రామాన తిరుగుతూ నిధి వసూలు చేయడమే గాక ఆ నిధిని పార్టీ కార్యాలయానికి చేర్చే వరకు బాధ్యతగా వ్యవహరించే వారు. 1970, 1980 దశకాల్లో సాగిన భూ పోరాటాల్లో వెంపటి సూర్యనారాయణ కీలక భూమిక పోషించారు. పంచె కట్టుతో నిండైన రూపం గల సూర్యనారాయణ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల తోడ్పాటు పొందే విషయంలోనూ ఆయనది ప్రత్యేకశైలి. చాలా కాలం సుదూర ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాల కోసం బస్సులోనే ప్రయాణించిన సూర్యనారాయణ ఆ తర్వాత టివిఎస్ మోపెడ్‌పై తిరిగే వారు. నిండు నూరేళ్ల పరిపూర్ణ జీవితాన్ని గడిపిన ఆయన స్వాతంత్ర్య సమరయోధునిగా కమ్యూనిస్టు పార్టీలో శ్రామికజన నేతగా పేరొందారు. కుటుంబ సభ్యులను సైతం తన మార్గంవైపే నడిపించారు. వెంపటి ప్రకాష్, వెంపటి అరుణ్ లు ఏఐటియుసిలో పని చేశారు. ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీ విస్తరణ, నిర్మాణంలో తనదైన ముద్ర వేసిన ఆయన ఇప్పటి ఆర్థిక స్థితిగతులను అప్పుడే వివరిస్తూ పార్టీ శిక్షణా తరగతుల్లో అర్థశాస్త్రం బోధించే వా రు. ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీపై తనదైన ముద్ర వేసిన సూర్య నారాయణ అమరుడు, ధన్యజీవి. ఆయన మార్గం సదా అనుసరణీయం.

### మాట కరుకు.. మనసు సున్నితం : కూనంనేని

వెంపటి సూర్యనారాయణతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండేవి. నేను మొదటి విశాలాంధ్ర విలేకరిగా కొత్తగూడెం వచ్చినప్పుడు పార్టీ నిర్మాణ బాధ్యతల్లో ఆ ప్రాంతంలో ఉన్న ఆయన నన్ను ఇంటికి పిలిచి అప్యాయంగా మాట్లాడడంతో పాటు స్థానిక పరిస్థితులను, కమ్యూనిస్టు పార్టీ పంథాను వివరించారు. ముఖ్యంగా పాల్వంచ ప్రాంతంలో సిద్ది వెంకటేశ్వర్లు, నూతి వెంకట్రావు, వీసంశెట్టి వెంకటేశ్వర్లును కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా తీర్చిదిద్ది ఆ ప్రాంతంలో బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో విశేష కృషి చేశారు. సమస్యల పట్ల తన అభిప్రాయాన్ని నిష్కర్షగా ఉండే సూర్యనారాయణ ముక్కుసూటిగా వ్యవహరించే వారు. ఆయన మాట మాత్రం కరుకుగా ఉండేది కానీ మనసు మాత్రం సున్నితం. నేను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తూ ఎదిగేందుకు సహకరించిన అనేక మందిలో సూర్యనారాయణ ఒకరు. వారి కుటుంబంతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండేవి. వారి కుటుంబ సభ్యులు కూడా కమ్యూనిస్టు భావాజలంతో పనిచేయడం అభినందనీయం. నేను సిపిఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడంలోనూ సూర్యనారాయణ కీలక భూమిక పోషించారు. మరణించి ప్రజల మధ్య జీవించే అరుదైన వ్యక్తులలో సూర్యనారాయణ ఒకరు. ఆయన సంస్మరణ సందర్భంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ ఆయన ఆశయ సాధనకు పునరంకితమవుదాం.

# తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తాం





## -బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము ప్రకాష్

**ప్రజాపక్షం/బోనకల్‌:** పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని ఆయన మనవడు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి 56వ ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా తూము ప్రకాష్ ఈ క్యాంపుకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదలకు, దళితులకు ఆస్తి దక్కాలన్న ఉద్దేశ్యంతో రాయన్నపేట, కలకోట గ్రామాల్లో భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన ఘనత ఈ ప్రాంతంలో తూము ప్రకాశ్‌రావుకే దక్కిందని అన్నారు. ప్రజల కోసం పాటు పడే వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, అందుకు తూము ప్రకాశరావు ఓ ఉదాహరణ అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం పోరాడి తన సర్వస్వాన్ని సైతం త్యాగం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. బిపి, షుగర్, కంటి పేషంట్లకు బత్తినేని ట్రస్ట్ సేవలు ఓ వరమని కొనియాడారు. ప్రకాశరావు ఆశయాలను కొనసాగించేలా వారి కుటుంబసభ్యులందరూ బత్తినేని చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి విద్య, వైద్య, సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బిపి, షుగర్ పేషంట్లు నెలకు ఒక్కసారి వైద్య పరీక్షలు చేయించుకొని, క్యాంపు వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ క్యాంపులో 100మందికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించగా, వైద్యులు ఎస్ సదానందం, డి సాయికుమార్‌లు వైద్యసేవలందిచారు. ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, క్యాంపు సహాయకులు ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావుల చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, బోళ్ల ప్రసాదరావు, టిడిపి నాయకులు దుగ్గి భద్రయ్య, క్యాంపు సహాయకులు ఆకెన పవన్, యంగల గిరి, వై ఉజ్వల్ చరణ్, మారపోగు గోపి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితులకు రక్తదానం




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండ్రస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా తలసేమియా బాధితులకు రక్తదాన శిభిరం ను నిర్వహించారు. మండలం లోని రాజేశ్వరపురం ఫ్యాక్టరీ వద్ద ఆదివారం కార్యక్రమం ను నిర్వహించారు. తొలుత సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య చేతుల మీదుగా కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.  కృష్ణయ్య పుట్టిన రోజు సందర్భంగా కార్మికులు, సిబ్బంది తలసేమియా బాధితులకు రక్తదానం చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎం (కేన్) అప్పారావు, ఏజీయం(హెచ్ఎర్) నరేష్, సంస్థ అధికారులు, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని మహిళ మృతి

**ప్రజాపక్షం/జూలూరుపాడుః** కారు ఢీకొని మహిళా మరణించిన ఘటన బేతాళ పాడు పంచాయతీ పీకలా తండాలో జరిగింది. వివరాలలోకి వెళితే.. ఎస్సై జూలూరుపాడు రవి కథనం ప్రకారం.. మృతురాలు అయిన గుగులోతు బుల్లి ,భర్త పేరు: పీన,58 సంవత్సరాలు అను ఆమె తన అన్న అయిన బానోతు కసన ద్విచక్ర వాహనం వెనకాల కూర్చొని పడమటి నరసాపురం వెళ్లి, అచట పనులు ముగించుకొని తిరుగు ప్రయాణమై ఇంటికి వస్తుండగా, మార్గ మధ్యలో రేగళ్ల తండా గ్రామ శివారుణ గల కోళ్ల ఫారం వద్దకు చేరుకునే సరికి, బానోత్ కసన నడుపుకుంటూ వస్తున్న ద్విచక్ర వాహనాన్ని, వెనకాల నుండి కారు అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి ఢీకొనగా కింద పడిపోయిన గుగులోతు బుల్లికి తీవ్ర రక్త గాయాలు కాగా,వెంటనే అచటనున్న స్థానికులు చికిత్స కొరకు ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గత రాత్రి 11:30 గంటల సమయంలో మరణించినది. మృతురాలి కుమారుడు గుగులోతు అప్పు నాయక్ , తండ్రి పేరు పీన , కారు డ్రైవర్ అయిన బానోతు రవి తండ్రి పేరు : సేవియాపై చట్టరీత్యా చర్య తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు ఇవ్వగా ఎఫ్ఐఆర్ నమోదు చేయనైనది.

# ఏఎంసి ఛైర్మన్‌ను పరామర్శించిన ఎంపి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావును ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి పరామర్శించారు. ఇటీవల ఏఎంసి ఛైర్మన్ తండ్రి యరగర్ల పిచ్చయ్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెంలోని వారి స్వగృహంలో ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.  పిచ్చయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ కిషోర్, నాయకులు కాపా ఆదినారాయణ, కిలారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/వైరాః** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూ రు కోటేశ్వరరావు ఆదేశాల మేరకు వైరా టౌన్ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన దేశవ్యాప్త కులగణన సర్వే సందర్భంగా వైరా రింగు రోడ్డు సెంటర్ నందు మోడీ  చిత్రపటానికి పాలాభిషేకం చేశా రు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు రామారావు, మాదినేని సత్యనారాయణ, ఓర్సు శ్రీనివాస్, వెంకటేష్, వల్లెపు అనిల్, చెరుకూరు కృష్ణారావు, మద్దినేని వెంకటసుభాష్, కూరగాయల దిలీప్, లోకేష్, మెరుగు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధిర పట్టణాభివృద్ధే ధ్యేయం

**- రూ.128కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి**



**ప్రజాపక్షం/ మధిర :** నియోజకవర్గ కేంద్రమైన మధిరను స్మార్ట్ సిటిగా అభివృద్ధి చేయటమే తన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మధిర పట్టణంలోని వైఎస్సాఆర్ విగ్రహం సమీపంలో రూ.128కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులను ఆదివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజి ఏర్పాటు కావాలన్న ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. మధిర పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర మున్సిపాల్టీ పరిధిలోని మధిర పట్టణం, అంబారుపేట, మడుపల్లి, ఇల్లెందులపాడు, జిలుగుమాడు గ్రామాలకు కలుపుకుని అండర్ డ్రైనేజి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. మధిర పట్టణంలో మేజర్ స్మార్ట్ వాటర్ డ్రైన్ ఆర్‌సిసి రిటైనింగ్ వాల్, ఓసి ఈ ఎంఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని ఈపనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండ్ గ్రౌండ్ డ్రైనేజి పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధింత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులు సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం వల్ల పట్టణవాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పట్టణంలో పారిశుధ్యం, గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్‌డిఓ నర్సింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణగుప్తా, మున్సిపల్ కమీషనర్ సంపత్, మధిర తహశీల్దార్ రాంబాబు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బోనకల్ మండలంలో రెవెన్యూ సదస్సు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బోనకల్ మండలంలో నేడు (సోమవారం) నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి ఈనెల 16 వరకు రెండు బృందాలతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఒక బృందానికి బోనకల్ తహసీల్దార్, రెండవ బృందానికి మధిర తహసీల్దార్ నేతృత్వం వహిస్తారని ఆయన తెలిపారు. సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మండల పరిధిలోని గార్లపాడు గ్రామ పంచాయతీ వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు భూ సమస్యలు ఉన్న వారు ఈ సదస్సులో పాల్గొని తమ సమస్యలను లిఖితపూర్వకంగా తెలుపుతూ దరఖాస్తులను అందజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## కార్మిక కవాతును జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ఖమ్మం :** హైదరాబాద్‌లో సోమవారం జరగనున్న ఆర్టిసి కార్మికుల కవాతును జయప్రదం చేయాలని ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి పాటి అప్పారావు విజ్ఞప్తి చేశారు. 12 ఏళ్లుగా ఆర్టిసి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభించక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. కార్మిక వర్గ సామూహిక హక్కులు, సంక్షేమం, జీతభత్యాల సవరణ , పదోన్నతులు, పెండింగ్‌లో ఉన్న బకాయిల చెల్లింపు, పని వాతావరణంలో మెరుగుదల, వృత్తి గౌరవానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆర్థిక స్థిరత్వాన్ని, కార్మికుల మానసిక ప్రశాంతతను ఈ సమస్యలు దెబ్బతీస్తున్నాయని అప్పారావు తెలిపారు. ఆర్టిసి కార్మికులు ఐక్య కార్యాచరణతో ఆర్టిసి కళా భవన్ నుంచి బస్ భవన్ వరకు చారిత్రాత్మక కవాతును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి కార్మికుడు ఈ ర్యాలీలో భాగస్వాములు కావాలని తమ సహ ఉద్యోగులతో కలిసి ర్యాలీ జయప్రదానికి కృషి చేయాలని అప్పారావు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర జేఏసి కార్యక్రమాలను విజయవంతం చేస్తాం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేంత వరకు రాష్ట్ర జేఏసి కార్యాచరణ కార్యక్రమాలను ఖమ్మంజిల్లా ఉద్యోగ జేఏసి తరుపున విజయవంతం చేస్తామని ఖమ్మంజిల్లా టిజిఈ జేఏసి ఛైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఉద్యోగుల సదస్సులో ఖమ్మంజిల్లా ఉద్యోగ జేఏసి నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా జేఏసి ఛైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో జరిగిన ఉద్యోగ సదస్సు, ర్యాలీలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. రాష్ట్ర జేఏసి కార్యచరణ మేరకు మే 15 నుండి జరిగే నిరసన కార్యక్రమాలను, జూన్ తొమ్మిదిన జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నాకు ఖమ్మంజిల్లా ఉద్యోగుల పక్షాన పూర్తి స్థాయిలో మద్దతు తెలియజేస్తామన్నారు. రాష్ట్ర జేఏసి కార్యచరణను విజయవంతం చేస్తామని తెలిపారు. జేఏసి జిల్లా కన్వీనర్ కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారి అసంతృప్తి, ఆవేదన ఖమ్మం జిల్లా ఉద్యోగుల సదస్సులో బహిర్గతమైందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజివో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, వాసిరెడ్డి శ్రీనివాస్, డా॥ పి.విజయ్‌కుమార్, ఎస్. రాంబాబు, గోపాలకృష్ణ, బుర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులను అభినందించిన ఎంపి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి అభినందించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఎంపి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో త్రివేణి పాఠశాల విద్యార్థులను ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల కృషి ఫలితంగానే ఇంతటి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎంపికి వివరించారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన చదువు వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలన్నారు. త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు 600 మార్కులకు గాను వి ప్రణవి 587 మార్కులు సాధించి టాప్ ప్లేస్ నిలిచిందన్నారు. అదేవిధంగా ఎస్‌కె యాస్మిన్ 586, కె. సరయు 584, పూజిత లక్ష్మి 582, జే. లోహిత 581 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతి ఇద్దరిలో ఒక విద్యార్థి 500లకు పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సిఆర్‌వో మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా గోపవరం రోడ్డు

**-గ్రీన్‌ఫీల్డ్ హైవే మట్టితోలకాల్లో గుల్లయిన రోడ్డు**
**-పట్టించుకోని అధికారులు**
**-గ్రీన్‌ఫీల్డ్ కాంట్రాక్టర్ రోడ్డు వేయాలంటున్న వాహనదారులు**



**ప్రజాపక్షం/కొణిజర్ల :** కొణిజర్ల నుంచి గోపవరం మీదుగా పెద్దమునగాల, చిన్నమునగాల, రెడ్డిగూడెం తోపాటు వైరా మండలంలోని గ్రామాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. కాని గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుకోసం మరం, డస్ట్ సంవత్సరకాలంగా పెద్ద పెద్ద టిప్పర్లతో నిత్యం రాత్రింబవళ్లు తిరిగాయి. వేల సంఖ్యలో టిప్పర్లు తిరగడంతో బాగున్న రోడ్డు ఇప్పుడు మోకాలిలోతు గుంతలు ఏర్పడ్డాయి. గుంతల వలన ఈరోడ్డుమీద ప్రయాణించాలంటే కత్తిమీద సాములాగా తయారైంది. ఆటోలో ప్రయాణిస్తే ఒళ్లు గుల్లవుతుంది. ఈరోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. రహదారి పన్నులు ఠంచన్‌గా కట్టించుకునే సర్కార్ ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడినా పట్టించుకోకపోవడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టుమని ఒక్క కిలోమీటర్‌కూడా సక్రమంగా లేదంటే అతిశయోక్తికాదు. ఈరోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవల్సిందే. ద్విచక్రవాహనదారుల పరిస్థితి అయితే చెప్పనలవికాకుండా ఉంది. నిత్యం మండల కేంద్రంతోపాటు జిల్లా కేంద్రానికి ఎన్నో పనులమీద వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి చుక్కలు కనపడుతున్నాయి. ఈరోడ్డుపై వాహనాలు నడిపేందుకు కూడా వాహనదారులు భయపడే పరిస్థితి ఏర్పడింది. ఇక రాత్రిపూట ప్రయాణం చేయాలంటే కత్తిమీద సాములా తయారైంది. లారీలు, కార్లు, ఆటోలు వెళ్తుంటే వాటి టైర్ల వేగానికి లేచిన సన్నటి ఇసుక ద్విచక్రవాహనదారుల కళ్లలోపడి ఇబ్బంది పడుతున్నారు. నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో కంకర కొట్టుకుపోయి గుంతలు ఏర్పడుతున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కారణంగా టిప్పర్లు తిరగడంతో రోడ్డు మొత్తం పాడైపోయిందని గ్రీన్‌ఫీల్డ్ కాంట్రాక్టర్ ఈరోడ్డుకు తారు వేయించాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. కనీసం ఆర్‌అండ్‌బి అదికారులు ఈరోడ్డును పట్టించుకున్న పాపానపోలేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి గ్రీన్‌ఫీల్డ్ కాంట్రాక్టర్‌తో తారు వేయిస్తారా లేక అధికార యంత్రాంగం ప్రభుత్వ నిధులతో వేయిస్తారా అని నిలదీస్తున్నారు. రోడ్డు పాడైపోయి సంవత్సరకాలం కావస్తున్నా ఎవరు పట్టించుకోవడంలేదని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని రోడ్డును మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

## నెట్‌బాల్ సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపిక





**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** నెట్ బాల్ సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపిక మండల పరిధిలోని పెద్ద వెంకటగిరి ఉన్నత పాఠశాలలో జరిగింది. బచ్చోడు ఉన్నత పాఠశాల, హార్వెస్ట్ క్యాడర్ వ్యాలీ తదితర విద్యా సంస్థల నుండి 30 మంది బాలురు, 28 మంది బాలికలు హాజరయ్యారు. 24 మంది బాలురను 24 మంది బాలికలను రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. సెంట్‌జోసెఫ్ విద్యా సంస్థలో బాలికలకు పెద్ద వెంకటగిరిలో, బాలురకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వీరిలో నుంచి ఎనిమిది మందిని ఎంపిక చేసి ఈనెల 15 నుంచి 17 వరకు జనగాం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. నాగేశ్వరరావు, హైస్కూల్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి, పిడిలు రమణ, నెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఫణికుమార్, కోశాధికారి అఖిల్, స్థానిక ప్రముఖులు వెంకటనారాయణ, వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్

**-కుల గణనను బిఆర్ఎస్ స్వాగతిస్తుంది**
**-ఎంపి వద్దిరాజు**




**ప్రజాపక్షం/ఖమ్మం :** అన్ని రంగాల్లో తీవ్ర అణిచివేతకు గురవుతున్న ఓబిసిలకు చట్ట సభలలో రిజర్వేషన్ కల్పించే సమయం ఆసన్నమైందని బిఆర్ఎస్ పార్లమెంటరీ ఉప నాయకులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. జనాభా లెక్కలతో పాటు కుల గణనను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బిఆర్ఎస్ స్వాగతిస్తుందన్నారు. కులగణనతో మాత్రమే సరిపెట్టకుండా దామాషా పద్ధతి ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు కూడా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓబిసి వర్గానికి రిజర్వేషన్లు అమలు చేయడానికి ఈ కుల గణన దోహదపడుతుందన్నారు. యశోద ఆసుపత్రి యజమాన్యం ఏర్పాటు చేసిన కాపు సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపు ఇతర బిసి జనాభాను 50 లక్షల వరకు తగ్గించి చూపారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రాంతాలు వేరైనా కాపు, తెలగ, బలిజ, తూర్పు కాపు, మున్నూరుకాపులంతా ఒకటేనని సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మోహన్ తదితరులు పాల్గొన్నారు. యశోద ఆసుపత్రి యజమాన్యం ఆరువేల రాయితీ కార్డులను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఛైర్మన్ రవీందర్‌రావు, హన్మంతరావు, తమిళనాడు, కర్ణాటకు చెందిన సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ ఐడి పొందాలి

**-నేటి నుంచి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో వివరాల నమోదు**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం ద్వారా పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతు 11 అంకెల ఫార్మర్ ఐడిని పొందాలని రఘునాథపాలెం మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి ఆదివారం తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ, మండల, క్లస్టర్ పరిధిలోని క్షేత్రస్థాయిలో ఏఈవోలు గ్రామంలోని రైతులందరికీ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చేటటువంటి ప్రభుత్వ రాయితీలైనటువంటి పంటల బీమా, పిఎం కిసాన్ వంటి పథకాలకు అర్హులవుతారన్నారు. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతు ఏఈవోల దగ్గర ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 అంకెల ఐడిని పొంది భద్రపర్చుకోవాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోనుటకు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్‌కార్డుకు అనుసంధానించబడిన ఫోన్ నెంబర్ తీసుకుని ఏఈవో దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రఘునాథపాలెం మండలంలో క్లస్టర్ల పరిధిలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం గ్రామాల వారీగా ఈనెల ఐదు నుంచి వచ్చే నెల నాలుగు వరకు ఏఈవోలు ఆయా క్లస్టర్ల పరిధిలో గ్రామాల్లో అందుబాటులో ఉండి రైతులకు రిజిస్ట్రేషన్ చేస్తారని తెలిపారు. కోయచలక క్లస్టర్ పరిధిలోని చిమ్మపుడి రైతు వేదికలో ఈనెల 18న నుంచి 28 వరకు, కోయచలక గ్రామంలో ఈనెల 29 నుంచి జూన్ నాలుగు వరకు, మంచుకొండ క్లస్టర్ పరిధిలోని దొనబండలో ఈనెల 16, 17న , ఈర్లపుడిలో ఈనెల 19 నుంచి 22 వరకు, కొర్లబోడుతండాలో ఈనెల 23న, లచ్చిరాంతండాలో ఈనెల 24 నుంచి 26 వరకు, మంచుకొండలో ఈనెల ఐదు నుంచి 15వరకు, తాటాకులతండాలో ఈనెల 27, 28 తేదీల్లో ఏఈవోలు ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తారని తెలిపారు. రఘునాథపాలెం క్లస్టర్ పరిధిలోని రఘునాథపాలెంలో ఈనెల ఆరు నుంచి ఎనిమిది వరకు, రేగులచలకలో ఈనెల తొమ్మిది నుంచి 25 వరకు, వేపకుంట్లలో ఈనెల 26 నుంచి 28 వరకు, రాంక్యాతండా క్లస్టర్ పరిధిలో బద్యాతండా ఈనెల 16న, ఈర్లపుడి ఈనెల ఐదున, మూలగూడెం ఈనెల 18న ఎన్‌వి బంజర ఈనెల 20న, పంగిడి ఈనెల 22న, రజబ్‌అలీ నగర్ ఈనెల 30న ఫార్మర్ రిజిస్ట్రీ కోసం ఏఈవోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. వి. వెంకటాయపాలెం క్లస్టర్ పరిధిలో చింతగుర్తిలో ఈనెల 28న, గణేశ్వరం ఈనెల 29 నుంచి నాలుగు వరకు, మల్లేపల్లి చింతగుర్తి ఈనెల 18 నుంచి 26 వరకు, పరికలబోడు తండా ఈనెల 27, రాములు తండా ఈనెల 16 నుంచి 17 వరకు, వి. వెంకటాయపాలెం ఈనెల ఐదు నుంచి 15 వరకు ఏఈవోలు అందుబాటులో ఉంటారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రపంచ మానవాళి గతిని మార్చింది ఎర్రజెండా

**రాపల్లిలో మేడే వారోత్సవాల్లో వక్తలు జమ్ముల, బొంతు**





**ప్రజాపక్షం/బోనకల్:** ప్రపంచంలో కార్మికుల, కర్షకుల మానవాళి గతిని మార్చింది ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు బొంతు రాంబాబులు అన్నారు. మండలంలోని రాపల్లిలో సిపిఐ, సిపిఎంల సంయుక్త ఆధ్వర్యంలో 139 మేడే వారోత్సవాలను అదివారం నిర్వహించారు. తొలుత రాపల్లి గ్రామంలోని ఎస్సి, బిసి కాలనీలలో పాటు గ్రామంలో బొడ్డు రాయి సెంటర్ వద్ద ఉన్న సిపిఐ, సిపిఎం పతకాలను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని విధానంకై పోరాడిన కార్మికుల రక్తంలో నుంచి ఆవిర్భవించింది ఎర్రజెండా అన్నారు. ఎర్రజెండా ఏర్పడిన నాటి నుండి అప్పటి వరకు దోపిడి సమాజంలో బతుకుతున్న మానవాళిని పోరాటం వైపు నడిపించి వారి గతిని మార్చిందని అన్నారు. శ్రమ దోపిడియే లక్ష్యంగా చేసుకొని సంపదను గడించే పెట్టుబడిదారుల దోపిడి కూరల నుండి శ్రామికులను రక్షించింది ఎర్రజెండా అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 196 దేశాలలో ఎర్రజెండా ఎగిరింది అన్నారు. భారతదేశంలో 1923వ సంవత్సరంలో చెన్నై నగరంలో అప్పటి కమ్యూనిస్టు నాయకులు సింగారవేలిశెట్టి ఆర్ మొట్టమొదటి సారి ఎర్రజెండా ఎగురవేశారన్నారు. 1920 సంవత్సరంలో ఏఐటియూసీ ఆవిర్భవించందని ఆనాటి నుండి ఈనాటి వరకు ఎర్రజెండా నీడలో తమ హక్కుల కోసం పోరాటం చేస్తుందని అన్నారు. వందల సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల రూపంలో ఉన్న హక్కులను నరేంద్రమోడీ హరించేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని అన్నారు. నరేంద్రమోడీ ఏ చట్టం తీసుకువచ్చిన అది ప్రజా వ్యతిరేక చట్టంగానే ఉందని విమర్శించారు. ఆపరేషన్ కగారు పేరుతో జరిగే ఎన్‌కౌంటర్‌లన్ని ప్రభుత్వహత్య లేనన్నారు. దీనిని ఖండించకపోతే రేపు మరొక పేరు చెప్పి ముస్లింలను, ఇంకొక పేరు చెప్పి కిస్టియన్లను తర్వాత కమ్యూనిస్టులను చంపుకుంటూ వస్తారని వారు విమర్శించారు. కనుక ప్రజలందరూ మొక్కకంతంతో ఖనిజ సంపదను దోచుకునేందుకు చేపట్టిన ఆపరేషన్ కగారును వ్యతిరేకించాల్సిందేనన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు, గ్రామీణ ప్రాంత హర్తాల్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మండల సిపిఐ, సిపిఎం మండల నాయకులు ఏనుగు రవి, కొనకోళ్ల హనమంతరావు, నల్లమల నాగేశ్వరరావు, సిపిఐ, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు ఏనుగు రామకృష్ణ, గంగదేవుల అచ్చాలు, రాచకొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో నరేష్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే







**ప్రజాపక్షం/వైరా:** వైరాలో బ్రాహ్మణపల్లి రోడ్డులో బస్టాండ్ వెనక కొత్తా కాంప్లెక్స్‌లో నూతనంగా డాక్టర్ బత్తినేని శ్రీహర్ష, ఎండి.జనరల్ మెడిసిన్‌చే ఏర్పాటు చేయబడిన నరేష్ ఆసుపత్రిని ఆదివారం వైరా ఎమ్మెల్యేరాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరేష్ ఆసుపత్రి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని డాక్టర్ శ్రీహర్ష ఉత్తమ వైద్య సేవలతో అందరి బంధువుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపాల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతి, ప్రముఖ వైద్యులు లయన్ కాపా మురళీ, డాక్టర్ డి.కోటయ్య, పి.భాస్కర్‌రావు, ఖమ్మం వైద్యులు కన్నెగంటి శివరామకృష్ణ, వుంద్రు శ్యామ్ బాబు, కాన్సల్టెంట్ డాక్టర్ రావూరి సాయిదీప్, ప్లాస్టిక్ సర్జన్‌లు, కొత్తా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ఇల్లెందు:** రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఇల్లెందులోని పలువురిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి బొమ్మగాని రమేశ్, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గౌరిశెట్టి సత్యనారాయణలను ఆదివారం వారి చెంతకు వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మానసికంగా ఎటువంటి ఇబ్బందులు పడొద్దని ప్రశాంతంగా ఉండి త్వరితగతంగా కోలుకొనే విధంగా తగు శ్రద్ధ చూపించాలని, తమకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సరికొండ ప్రసాద్, అబ్బురి డానియేల్, ఎస్.రాజేశ్, నందు, తుమ్మల అనుచరులు కనగాల పేరయ్య, ప్రభుదాస్, రాజేందర్, పాలమూరు బాలకృష్ణ, వత్స వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె.జానీ, కోటగిరి ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్లు, దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడలలోని ఆళ్లపల్లి సై టీం క్రీడాకారులకు క్రికెట్ కిట్టు, దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు వీరాభిమాని సయ్యద్ ఆరిఫ్ తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం క్రీడల మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యువత సత్ ప్రవర్తనతో, సన్మార్గంలోనూ నడవాలని, క్రీడలతో పాటు విద్యారంగంలోనూ ఉన్నత పదవులను అధిరోహించడంలోనూ, భారత దేశ సమాజానికి మంచి పౌరులుగా స్వగ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించి, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో మండల క్రికెట్ క్రీడాకారులకు సొంత ఖర్చులతో క్రికెట్ కిట్టు, దుస్తులను క్రీడాకారులకు పంపిణీ చేయడంతో క్రికెట్ క్రీడాకారుడుగా, పినపాక నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శిగా, నాయకులుగా, స్వగ్రామానికి చెందిన వాడిగా ఎంతో సంతృప్తిగా ఉందని, పంపిణీ పట్ల గర్వపడుతున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో నవీన్, నవీన్, సమీర్ సల్మాన్, సందీప్, వినోద్, అబ్బాస్, సాయిరాం, ప్రణయ్, కుమార్ స్వామి, బాబు, ఖలీల్, ఏహియ, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం మండల అధ్యక్షునిగా నాగరాజు




**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన యువకుడు జవ్వాజి నాగరాజు వైరా మండల యాదవ సంఘం అధ్యక్షులుగా నియమితులయ్యారు. దానికి సంబంధించిన నియామక పత్రాన్ని యాదవ సంఘం పెద్దలు, మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం నియామక పత్రాన్ని జవ్వాజి నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా జవ్వాజి నాగరాజు యాదవ పెద్దలు కూరాకుల నాగభూషణం, గుమ్మా రోశయ్యతో పాటు పలువురు యాదవ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.